



# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 148 | శనివారం, 18 అక్టోబర్ 2025 | పేజీలు : 4




## ఆరోగ్యకరమైన జీవన శైలి అలవాటు చేసుకోవాలి

- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- ఘనంగా పోషణ మాసం ముగింపు సభ

2 లో



# కదం తొక్కిన జర్నలిస్టులు

- జనగామలో వ్యాప్తం పలుచోట్ల నిరసన
- ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

**జనగామ, మన చౌరాస్తా :**

జనగామ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు కదం తొక్కారు. సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై ఏపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ ఆర్టీసీ చౌరస్తాలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సాక్షి దినపత్రిక, టివి జర్నలిస్టులు కొత్తపల్లి కిరణ్, సురిగల భిక్షపతి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్రగామి ఎడిటర్ కన్న పరశురాములు, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి, ఐజేయూ స్టేట్ కౌన్సిల్ మెంబర్ పార్నంది వెంకటస్వామి మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం పత్రిక స్వేచ్ఛను హరించే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ఏపీ సర్కారు తన పద్ధతి మార్చుకోవాలని, లేకుంటే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు అశోక్, ఆనంద్, హింగే మాధవరావు, లక్షణరావు, వంగ శ్రీకాంత్ రెడ్డి, బండి శ్రీనివాస్, భాస్కర్, ఉపేందర్, సంతోష్ కుమార్, యూసుఫ్, వినయ్, సుధాకర్,బాబా, జైపాల్ రెడ్డి, రమేష్, నవీన్ చారి, భాను, శ్రీను నాయక్, అశిష్, సుప్రిం, మణి, ఆఫ్రోస్ తదితరులు పాల్గొన్నారు.

**పాలకుర్తిలో..**

సమాజానికి మూల స్తంభమైన మీడియాపై రాజకీయ కక్షలు సరికాదని, ప్రభుత్వ వైఫల్యాలు ప్రశ్నించినందుకు ఏపీ ప్రభుత్వ దాడులు హేయమైన చర్య అని సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య అన్నారు. ఏపీలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు మీడియాపై దాడులను నిరసిస్తూ జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో రహదారిపై నిరసన తెలిపారు. ప్లకార్డులు చేతబూని చంద్రబాబు ప్రభుత్వ తీరును ఎండగట్టారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు సురేష్ నాయక్, గుగులోతు శ్రీనివాస్ నాయక్, ప్రజా సంఘాల నాయకులు దోపటి రవి, ఎడవెల్లి కుమార్, గడ్డం వరుణ్, జర్నలిస్టులు మేరుగు మధు, దాసరి యాకయ్య, జిలుకర రాజు, కోతి సుధాకర్, తూటి పరశురాములు, గాదెపాక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**దేవరుప్పులలో..**

ప్రజాస్వామ్య మనుగడ కోసం నిత్యం పాటుపడే పత్రికా స్వేచ్ఛపై పాలక వర్గాల రాజకీయ కక్ష సాధింపుల చర్యలు తగవని ప్రతిపక్షాల మండల నేతలు సింగారపు రమేష్, బిల్లా తిరుపతిరెడ్డి, తీగల దయాకర్, పడమటింటిన నర్సింహ్మా విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జనగామ-సూర్యాపేట రహదారి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డిపై ఏపీ ప్రభుత్వం అక్రమ కేసుల బనాయించే చర్యలను నిరసిస్తూ ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి బేషరతుగా సత్వరమే కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఈటూరి విజయ్‌కుమార్, నల్ల లక్ష్మీపతి, ఊడుగు సందీప్‌కుమార్, పత్తేపురం శేఖర్, సారయ్య, సోమేష్, గోవర్ధన్, బీఆర్ఎస్ వర్కింగ్ మండల ప్రెసిడెంటు రామ్‌సింగ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నర్సింహ్మా, బీఆర్ఎస్, సీపీఎం మండల నాయకులు యాకయ్య. రవి, బిక్షపతి, రాములు, యాదగిరి పాల్గొన్నారు.





# ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకోవాలి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- ఘనంగా పోషణ మాసం ముగింపు సభ



**జనగామ, మన చౌరాస్తా :** ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాడు చేసుకోవాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం ఎంఎంఆర్ గార్డెన్ లో నిర్వహించిన పోషణ మాసం ముగింపు సమావేశానికి స్టేషన్‌ఘన్‌పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరితో కలిసి కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ముఖ్య అతిథిగా హైజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచి ప్రసవం అయిన తర్వాత వైద్య పరంగానే కాకుండా పోషణ పరంగా కూడా ప్రభుత్వం శ్రద్ధ పెడుతుందన్నారు. అంగన్‌వాడీ సెంటర్లలో ప్రతి రోజు కోడిగుడ్లు, పాలు ఇస్తున్నారని, వాటి ద్వారా కడుపులో ఉన్న బిడ్డలకు పోషకాహారం అందాలన్నారు. గర్భిణులు,బాలింతలు తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రంలోని పాలు, గుడ్లు, ఆహారం తీసుకోవాలన్నారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణులు, మహిళలు, కిషోర బాలికలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్ధాలనే లక్ష్యంతో పోషణ మాసం నిర్వహిస్తున్నమన్నారు. ఇందులో భాగం గా ఆరోగ్యజీవనానికి కావాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తూ... మహిళల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ విషయం లో హెల్త్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు బాగా పని చేస్తూన్నరన్నారు. రక్త హీనత లేకుండా చూడడంలో మరింత దృష్టి పెట్టాలన్నారు. ప్రి ప్రైమరీ విద్యకి సంబంధించి ఎలా భోదిస్తే పిల్లలకు సులభంగా అర్ధమవుతుందో... అలాగే అంగన్‌వాడీ టీచర్లు చెప్పాలన్నారు. పోషణ మాసంలో భాగంగా నిర్వహించే కార్యక్రమల ద్వారా గర్భిణులు, శిశువులకి మంచి ఆరోగ్యం పట్ల అన్ని అంశాల మీద అవగాహన పెరగాలన్నారు. వ్యక్తి గత శుభ్రత, ఐరన్ టాబ్లెట్లు వేసుకోవడం, ఫీడింగ్ విషయంలో జాగ్రత్తలపై అందరికి అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో చివరగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గర్భిణులకు సీమంత నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీవో గోపిరామ్, జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, డీఎంహెచ్‌వో మల్లికార్జున్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి, సిడిపివోలు, సూపర్‌వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.







## నేటి బీసీ బంద్‌ను విజయవంతం చేద్దాం

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య**



స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా : నేడు బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తన పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి లేని విధంగా వ్యవహరిస్తోందని అన్నారు. పార్లమెంట్ లో చర్చించి చట్టం చేయాల్సిన పని శాసనసభలో చేసి నెపం ఇతరులపై వేస్తోందని విమర్శించారు. బీసీల హక్కుల కోసం జాతీయ స్థాయిలో మొదటగా పోరాడిన నాయకుడు కేసీఆరే అని పేర్కొన్నారు.

## బంద్‌ను సక్సెస్ చేయాలి

**బీఆర్ఎస్ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్**



**జనగామ, మన చౌరాస్తా :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ జారీ చేసిన జీఓ నంబర్ 9ని సుప్రీం కోర్టు, హైకోర్టులు కొట్టివేయడం ప్రజా వ్యతిరేకమని, అభివృద్ధి నిరోధకమని, వెనుకబడిన వర్గాలను ఇంకా వెనక్కి నెట్టేసేదిగా ఉన్న ఈ తీర్పులను తీవ్రంగా నిరసిస్తున్నట్లు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు తమ పోరాటం ఆగదని అన్నారు. విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు, రవాణా వ్యవస్థ స్వచ్ఛందంగా బంద్ పాటించాలని కోరారు.

## సీపీఆర్‌పై అవగాహన




**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో సిబ్బందికి శుక్రవారం సీపీఆర్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించడంలో సీపీఆర్ కీలక పాత్రను వివరించారు. 'ప్రతి ఒక్కరూ సీపీఆర్ పద్ధతిని నేర్చుకోవడం ద్వారా ప్రాణాలను రక్షించడంలో భాగస్వామ్యం కావచ్చు. సమయానికి సరైన విధంగా చర్య తీసుకుంటే విలువైన ప్రాణాలు కాపాడవచ్చు..' డాక్టర్లు తెలిపారు. కార్యక్రమంలో జీజీహెచ్ పర్యవేక్షకులు డా.రాజలింగం, డా. మధుకర్ యాదవ్, డా. గోపాల్ రావు, డా.బిక్షపతి, డా. హరికృష్ణ, డా.రవి తేజ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

## ప్రిన్సిపాల్ పావని కుమారి

## జీజేసీలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుక




**జనగామ, మన చౌరాస్తా :** ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పావని కుమారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా జనగామ జిల్లా ఇంచార్జి ఇంటర్మీడియట్ విద్య అధికారి శాగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో గర్ల్స్ కాలేజీ ప్రిన్సిపాల్ శీకటి సునంద, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు, కళాశాల కల్చరల్ ఇంచార్జి ప్రియదర్శిని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, స్పోర్ట్స్ ఇంచార్జి మరిపెల్ల రవిప్రసాద్, కళాశాల స్టాఫ్ సెక్రటరీ యెలా శ్రీకాంత్ రెడ్డి, అధ్యాపకులు వేముల శేఖర్, మహమ్మద్ ఆఫ్జాల్, డాక్టర్ వరుధిని, గోక గణేష్, నాగేందర్, కరుణాకర్, రజిత, ఇశ్రాత్ భాను, ముక్తదిర్, కాపర్తి శ్రీనివాస్, సబిహా బేగం, నీతా, రేఖ, సురేష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్షానికి ముస్లిం కమిటీ మద్దతు

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట దుర్గమ్మ గుడి స్థలాన్ని అక్రమార్కులకు అప్పగించడాన్ని నిరసిస్తూన్న అఖిలపక్షానికి తామూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నమని బచ్చన్నపేట ముస్లీం కమిటీ సభ్యులు అన్నారు. 50 ఏళ్లుగా కబ్జాలో ఉన్న బచ్చన్నపేట దుర్గమ్మ గుడి స్థలాన్ని అక్రమంగా అక్రమార్కులకు కేటాయించడం నిరసిస్తూ ముస్లిం కమిటీ బచ్చన్నపేట మసీద్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిలపక్ష పార్టీలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుంది అని తెలిపారు. బచ్చన్నపేట దుర్గమత గుడి స్థలాం విషయం అక్రమంగా కేటాయింపు చేసినవారి పై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ముస్లిం కమిటి సభ్యులు, సదార్ సమ్ సీర్, మున్నభాయ్, గౌస్, అజీం, ఎక్బల్, షబద్దీన్, జహంగీర్, దస్తగిర్, షబ్బీర్, జావేద్, బషీర్, కాజమోయిద్దీన్, సత్తర్, నయుం, ఈసుబ్, సర్వర్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్తకు ప్రశాంత్ రెడ్డి పరామర్శ



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బచ్చన్నపేట టౌన్ ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్ అలియాస్ చిట్టిని యువజన కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు. ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. అదే విధంగా తన స్వంత నిధులతో నరేష్‌కు మంజూరైన ఇందిరమ్మ ఇల్లును పూర్తిగా నిర్మించి అందజేస్తానని ప్రశాంత్ రెడ్డి ప్రకటించారు. ఆయన వెంట బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండకింది హరిబాబు, సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, జిల్లా సందీప్, దత్రపు నరేష్, మాజీ ఉపసర్పంచ్ హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్, మండల సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు ఉన్నారు.

# బీసీ బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు




**కొమురవెల్లి, మన చౌరాస్తా :** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు నేడు జరిగే బంద్‌లో సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా రాజకీయ పార్టీలకతీతంగా సమస్త బీసీ శ్రేణులు పాల్గొని, బీసీల ఐక్యతను చాటాలని సిద్దిపేట జిల్లాతో పాటు వివిధ మండలాల్లోని విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంకులు, సినిమా హాల్ లు, హోటల్ లు, బస్సులు, ఆటోలు, షాపింగ్ మాల్ లు తదితర సంస్థలు స్వచ్ఛందంగా బందులో భాగస్వాములు కావాలని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ తెలంగాణ బందు ద్వారా బీసీల ఐక్యతను చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీలకు జరుగుతున్న అన్యాయాలు దేశానికి కనిపించడం కోసమే ఈ బందు చేయాల్సి వచ్చిందని, బీసీ లకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీలకు న్యాయబద్ధంగా రావలసిన రిజర్వేషన్ లను, అగ్రకులాలు కోర్టులను వేదికగా చేసుకొని అడుగడుగునా అడ్డుకుంటున్నాయని ఇది ఎంతవరకు సమంజసం అని మహదేవుని శ్రీనివాస్ అన్నారు. పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరిగే బీసీ ఉద్యమంలో బీసీ ల ఆత్మగౌరవాన్ని అభిమానాన్ని దెబ్బతీస్తూ బీసీ రిజర్వేషన్లను తగ్గించారని కుట్రలు చేస్తున్న వాళ్లకు బీసీ లు బుద్ధి చెప్పేలా, బీసీలు ఉద్యమించే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి శ్రీనివాస్, సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య, ఏర్పుల రాజు,పీఏసీఎస్ డైరెక్టర్ బత్తిని నర్సింహులు, స్వాములపల్లి రమేష్, జనగామ శ్రీకాంత్, ముత్యం ఆంజనేయులు, కుడిక్యాల బాల్మోహన్, ముత్యం కరుణాకర్, పొతుగంటి శ్రీనివాస్, గుండా మహేష్, లకు మల్ల పవన్, ముత్యం కరుణాకర్, పోన్నాం సతీష్, ఎనిశెట్టి కిరణ్, చింత పర్షారాములు, మేడికుంట శ్రీనివాస్, బాలనర్సు , చింతల రమేష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్తకొండ నుంచి శబరిమలకు మహా పాదయాత్ర

భీమదేవరపల్లి, మన చౌరాస్తా : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రుని సన్నిధానం నుండి కేరళ రాష్ట్రంలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప ఆలయానికి ముల్కనూర్ గ్రామానికి చెందిన గురుస్వామి అప్పని నటరాజ్ మహా పాదయాత్రను ప్రారంభించారు.


### 46 రోజులపాటు పాదయాత్ర

మొత్తం 46 రోజులపాటు కొనసాగే ఈ పాదయాత్రను ఆలయ ప్రధాన అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, అర్చకులు జానకిపురం రవి శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.

### 19వ మాలధారణ.. నాలుగో పాదయాత్ర

ఈ సందర్భంగా గురుస్వామి నటరాజ్ మాట్లాడుతూ ఇది తనకు 19వ మాలధారణ కాగా, నాలుగోసారి పాదయాత్ర చేయడం జరుగుతోందని తెలిపారు. ప్రతి యాత్రలో భక్తుల సమక్షంలో భక్తి భావంతో అయ్యప్ప స్వామి సేవ చేయడం తన అదృష్టమని ఆయన అన్నారు. కొత్తకొండ నుండి బయలుదేరిన ఈ పాదయాత్ర సిద్ధిపేటలో శ్రీ అఖిల అయ్యప్ప శబరిమల మహా పాదయాత్ర చారిటబుల్ ట్రస్టు సభ్యులతో కలసి కొనసాగుతుంది. అనంతరం శంషాబాద్, వర్ణకుండ, చిన్నమన్నూరు మీదుగా ప్రయాణిస్తూ నవంబర్ 27న శబరిమల అయ్యప్ప సన్నిధానానికి చేరుకోనుంది.

## భూమి సునీల్‌కు 'భూమి నేస్తం' బిరుదు



**హైదరాబాద్, మన చౌరాస్తా :** భూభారతి చట్టం రూపకర్త, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, భూమి సునీల్ గా రాష్ట్ర వ్యాప్తంగా మేక సునీల్ రెడ్డి సుపరిచితుడు. ఆయన హయాంలో ఎన్నో రైతు చట్టాలు వెలుగులోకి వచ్చాయి. రైతుల కోసం ప్రత్యేకంగా న్యాయ సలహా కేంద్రాలు ఏర్పాటు చేయడంలో సైతం కీలక పాత్ర పోషించారు. భూమి సునీల్ స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామం. రైతు నేస్తం ఆధ్వర్యంలో ఈనెల 26న హైదరాబాద్ లోని ముచ్చింతలలో ఓ కార్యక్రమంలో భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా మేక సునీల్ రెడ్డికి 'భూమి నేస్తం' బిరుదు ప్రదానం చేయనున్నారు.

## గుండె పోటుతో వ్యక్తి మృతి



**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమరవెల్లి మండలంలోని గురువన్నపేట గ్రామానికి చెందిన మైనర్ బాలికపై గత సంవత్సరం షర్బద్దీన్ అనే యువకుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. అట్టి కేసు విషయంలో శుక్రవారం తుది తీర్పు ఉండడంతో తన ఇద్దరు కుమారులతో సిద్దిపేట జిల్లా కోర్టులోకి వచ్చిన షర్బద్దీన్ తండ్రి బడే సబ్ కోర్టు పాంగనంలోనే గుండె పోటుతో మృతి చెందాడు.

# రైతు సంక్షేమమే లక్ష్యం

## ఎమ్మెల్యే కడియం




**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** రాష్ట్రంలో రైతు సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలంలోని నవాబ్ పేట, నెల్లుట్ల గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం నెల్లుట్ల గ్రామంలో ఎంపీ నిధుల ద్వారా మంజూరు చేసిన కురుమ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కడియం శ్రీహరి మాట్లాడుతూ... "రైతులు దళారుల వద్ద నష్టపోవద్దనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యం అమ్మాలని కోరుతున్నాం." అని అన్నారు. నవాబ్ పేటలోని కోదండరామాలయ అభివృద్ధి పనులకు రూ.1.03 కోట్లు ప్రతిపాదించినట్లు తెలిపారు. ఈ పనులు వచ్చే శ్రీరామ నవమి నాటికి పూర్తవుతాయని వెల్లడించారు. రాబోయే రాములవారి కళ్యాణం నూతన కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు చెప్పారు.

## బీసీల బంద్‌కు సహకరించండి

### ఉమ్మడి జిల్లా చైర్మన్ వేణుగోపాల్ గౌడ్

**హనుకొండ, మన చౌరాస్తా :** హన్మకొండ బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 18న నిర్వహిస్తున్న బంద్కు అన్నివర్గాల ప్రజలు సహకరించి, విజయవంతం చేయాలని కోరారు. బంద్ కు రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు బీజేపీ, కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, టీడీపీ, టిజెఫ్, అలాగే ప్రజా సంఘాలు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, గిరిజన సంఘాలు, మావోయిస్టు అన్ని విద్యార్థి సంఘాలు బంద్ కు మద్దతు ఇచ్చినందుకు వారిందరికి కృతజ్ఞతలు తెలిపారు. బంద్ కు మద్దతుగా శనివారం ఉదయం 8 గంటలకు కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ పూలే విగ్రహం నుండి టూ, ఫోర్ వీలర్ వెహికల్ లతో ర్యాలీ ప్రారంభమై పెట్రోల్ పంపు, హన్మకొండ చౌరస్తా, ములుగు రోడ్, పోచమ్మ మైదాన్ జంక్షన్, వెంకట్రాం టాకీస్, వరంగల్ రైల్వే స్టేషన్, పోస్ట్ ఆఫీస్, జేపీయన్ రోడ్, పోచమ్మమైదాన్ నుండి ఎంజీఎం సెంటర్, హన్మకొండ చౌరస్తా, నక్కలగుట్ట సెంటర్ నుండి నేరుగా కాజీపేట రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా వర్కింగ్ చైర్మన్ దొడ్డపల్లి రఘుపతి, వైస్ చైర్మన్, దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, వైద్యం రాజగోపాల్, తమ్మల శోభరాణి, కోఆర్డినేటర్ తంగళ్లపెల్లి రమేష్, అరేగంటి నాగరాజు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంబూరు దయాకర్ రెడ్డి కుమార్తె రిషిక సాయి కిరణ్ నిశ్చితార్థ వేడుక హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ ప్రముఖులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు.వారు నిశ్చితార్థ వేడుకలో పాల్గొని, కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి జీవితంలో సుఖసంతోషాలు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తంబూరు దయాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏసీబీ వలలో అవినీతి 'చేప'

- ఏసీబీకి చిక్కిన మత్స్యశాఖ అధికారులు
- సొసైటీ నుంచి రూ.70వేల లంచం
- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ



**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో శుక్రవారం నాడు ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఓ సొసైటీ నుంచి రూ.75 వేలు లంచం తీసుకుంటూ ఫీల్డ్ ఆఫీసర్ హరీష్ రెడ్హ్యాండెడ్గా దొరికారు. జిల్లా అధికారిని నాగమణి ఆదేశాల మేరకు ఫీల్డ్ ఆఫీసర్ లంచం డిమాండ్ చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఫీల్డ్ ఆఫీసర్ హరీష్, జిల్లా అధికారి నాగమణిపై పక్కా సమాచారంతో ఏసీబీ అధికారుల దాడులు చేసి, పట్టుకున్నారు. ఈ దాడులు అధికార వర్గాల్లో కలకలం రేపాయి.



## జాతీయ స్థాయి కరాటే పోటీలు

### సీఎస్‌కేఐ కప్ కు జోరుగా సన్నాహాలు



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** దేశవ్యాప్తంగా కరాటే క్రీడను మరింత ప్రజాదరణ పొందేలా చేయాలనే లక్ష్యంతో సీఎస్కేఐ (చో షిన్ కై ఇండియా) ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కరాటే పోటీలు సీఎస్ కే ఐ కప్ 2025 పేరుతో నవంబర్ 7, 8, 9 తేదీలలో కరీంనగర్ అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాడుగుల ప్రవీణ్ కరాటే బ్రోచర్‌ను విడుదల చేసి, ఈ జాతీయ క్రీడా మహోత్సవానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కరాటే లెజెండ్, సినీ నటుడు హీరో సుమన్ ని వ్యక్తిగతంగా ఆహ్వానించారు. ఈ పోటీలలో దేశంలోని 20కి పైగా రాష్ట్రాల నుంచి సుమారు 500 మందికి పైగా కరాటే క్రీడాకారులు పాల్గొననున్నారని నిర్వాహకులు తెలిపారు. పురుష, మహిళా విభాగాలలో వయస్సు ప్రాతిపదికన విభిన్న కేటగిరీలలో పోటీలు జరగనున్నాయి. కటాస్, కుమిటే విభాగాలలో ప్రతిభ కనబరచిన విజేతలకు మెడల్స్, ట్రోఫీలు, సర్టిఫికేట్లు ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయిపై జరిగిన దాడిని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల కుమారస్వామి మాదిగ, జిల్లా నాయకులు నల్ల అంజయ్య మాదిగ మాట్లాడుతూ "దళితుడైన బి.ఆర్. గవాయి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి. అందుకే ఈ దాడి చేశారు. ఇది కేవలం వ్యక్తిపై జరిగిన దాడి కాదు. ప్రజాస్వామ్య స్ఫూర్తి, రాజ్యాంగంపై జరిగిన దాడి" అని పేర్కొన్నారు. దాడికి పాల్పడ్డ వ్యక్తిపై తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని, దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి శిక్షించాలన్నారు. ఈ ఘటనపై స్వతంత్ర, నిష్పక్షపాత దర్యాప్తు జరిపించేందుకు ప్రజాస్వామ్య దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జీలతో కమిటీ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బిచ్చల నరసింహులు, సురేష్ బందారం, కొమ్ము శ్రీకాంత్, భాను, చింటూ, సంపత్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు విజయ్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాయకులు బచ్చన్నపేట తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

